# జైలు నిర్బంధస్థలం కాదు చెదిరిన జీవితాల పునర్నిర్మాణ ప్రదేశం






## కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్య

**ప్రజా దీవెన, హైదరాబాద్:** జైలు అంటే కేవలం నిర్బంధ స్థలం కాదని, చెదిరిన జీవితాలను పున ర్ని ర్మించడానికి అవకాశం ఇచ్చే ప్రదేశమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ వ్యాఖ్యానించా రు. ఖైదీల్లో సత్ప్రవర్తన తెచ్చి వారి ని మళ్లీ సమాజంలోకి పంపడమే జై ళ్ల శాఖ అసలు విజయమని ఆయ న అభిప్రాయపడ్డారు. 7వ ఆల్ ఇం డియా ప్రిజన్ డ్యూ టీ మీట్ 202 5ముగింపు వేడుకల్లో బండి సంజ య్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీ ట్లో అత్యధిక ట్రోఫీలతో తెలంగాణ జైళ్లశాఖ జాతీయ స్థాయిలో కీర్తి చా టిందన్నారు. జాతీయ స్థాయి పోటీ లను ఎంతో ఘనంగా నిర్వహించా రని సౌమ్య మిశ్రాను కేంద్రమంత్రి ప్ర త్యేకంగా అభినందించారు. 'జైలు వ్యవస్థ కేవలం భద్రతకే పరిమితం కాకుండా సంస్కరణలు, పునరావా సానికి వేదికగా మారుతోందని అ న్నారు. మహాత్మా గాంధీ కొన్ని సం దర్భాల నుంచి ప్రేరణ పొంది "నేర స్తుడిని కాదు, నేరాన్ని ద్వేషించండి' అని అన్నారని ఆయన గుర్తుచేశా రు. మరో అతిథిగా రాష్ట్ర మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మా ట్లాడుతూ ఎన్నో అంశాల్లో సం స్క రణలతో ముందుకు వెళుతున్న తె లంగాణ జైళ్ల శాఖను దేశ వ్యాప్తం గా రోల్ మోడల్ గా తీసుకోవాలని అన్నారు. జాతీయ స్థాయిలో డ్యూ టీ మీట్ ను విజయవంతంగా నిర్వ హించినందుకు తెలంగాణ జైళ్ల శా ఖను రాష్ట్ర ప్రభుత్వం తరుపున అ భినందిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ జైలు, శిక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మా ట్లాడుతూ ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు 28 పతకాలు (21 స్వర్ణం) సాధించి స మగ్ర విజేతగా నిలవడం గర్వకార ణమన్నారు. తమిళ నాడు 17 పత కాలు, మహారాష్ట్ర 16 పతకాలు సాధించాయని, మొత్తం 133 పత కాలను వివిధ విభాగాల్లో ప్రదానం చేసారు. హైదరాబాద్ లో నేషనల్ ప్రిజన్ అకాడమీ ఏర్పాటు, ఆధారి త ఆధునిక పర్యవేక్షణ, కొత్త డీ–అ డిక్షన్ సెంటర్లు, వరంగల్ లో హై– సెక్యూరిటీ జైలు నిర్మాణం వంటి సంస్కరణలను త్వరలో అమలు చే యబోతున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా హైదరాబాద్ లోని ఆర్బీ వీఆర్ఆర్ తెలంగా ణ పోలీస్ అకాడమీ ప్రాంగ ణంలో "7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ – 20 25" ముగింపు వేడుకలు గురువా రం రాత్రి ఘనంగా జరిగాయి. తెలం గాణ జైళ్ళు మరియు శిక్షణా సేవల విభాగం, కేంద్ర హెూంశాఖ కు చెందిన బ్యూరో ఆఫ్ పోలీస్ రీసె ర్చ్ అండ్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహించింది. ఈ పో టీలలో 21 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలి త ప్రాంతాల నుండి 1222 మందికి పైగా అ ధికారులు, సిబ్బంది పాల్గొ ని క్రీడలు, సాంస్కృతిక, ప్రొఫెషన ల్ మరియు ఫైన్ ఆర్ట్స్ విభాగాల్లో పాల్గొని అద్భుత మైన తమ ప్రతిభ కనబరిచారు. తొలిసారిగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ఎక్స్ పో ప్రిజన్ ప్రొడక్ట్స్ ప్రదర్శన అందరిని ఆకట్టు కుంది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ హెూం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్ట ర్ జితేందర్ ఐపీఎస్, బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అదనపు డీజీపీ రవి జోసెఫ్ ఐపీ ఎస్, ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ ఐపీఎస్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ కోసం ప్రభుత్వంతో అమీతుమీ

## సతీష్ రెడ్డి. రెడ్కో మాజీ చైర్మన్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, కాలేజీ యాజమాన్యాలను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోంది. ఫలితంగా మేనేజ్ మెంట్లు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి. వడ్డీ వ్యాపారుల మాదిరిగా వ్యవహరిస్తూ..డబ్బులు కడితేనే సర్టిఫికేట్లు ఇస్తామని వేధిస్తున్నాయి. దీంతో మరో మార్గం లేక చాలామంది విద్యార్థులు అప్పులు చేసి సర్టిఫికేట్లు తీసుకుంటున్నారు. యాజమాన్యాలు వ్యవహరిస్తున్న ఈ విధానం సరికాదు. సర్కారు రీయింబర్స్ మెంట్ ఇస్తే.. మళ్లీ విద్యార్థులకు డబ్బులు తిరిగి ఇస్తారా.?

విద్యార్థులు ఎవరు కూడా డబ్బులు కట్టకండి. మనమంతా కలిసి సర్కారుపై పోరాటం చేద్దాం. యాజమాన్యాలతో కలిసి సర్కారుపై పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ కూడా మద్దతు ఇస్తుంది. రీయింబర్స్ మెంట్ ఇచ్చే వరకు సర్కారుపై పోరాటం చేద్దాం. కానీ విద్యార్థుల జీవితాలతో మాత్రం యాజమాన్యాలు ఆటలు ఆడొద్దు.

రాష్ట్రంలో దాదాపు రూ.13 వేల కోట్ల రూపాయల ఫీరీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయి. 13 లక్షల మంది విద్యార్థుల చదువు పూర్తైనా.. రీయింబర్స్ మెంట్ రాక.. సర్టిఫికేట్లు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఉ ద్యోగాలు వచ్చినా, ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు వచ్చినా సర్టిఫికేట్లు లేకపోవడంతో వెళ్లలేకపోతున్నారు. దీనివల్ల 13 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నాయి. డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీ రీయింబర్స్ మెంట్ చెల్లించలేదు. ఒక్కో కాలేజీలో 200 నుండి 500 మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ ట్ రావాల్సి ఉంది. 20 నెలల్లో రెండున్నర లక్షల కోట్ల అప్పు చేసిన సర్కారు కేవలం రూ.10 వేలకోట్ల రూపాయల ఫీజు బకాయిలు మాత్రం చెల్లించడం లేదు. అంటే విద్యార్థులపై సర్కారుకు ఉన్న ప్రేమ ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

వందల కోట్లు పెట్టి హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ బీచ్ లు కట్టడానికి.. అందాల పోటీలు నిర్వహించడానికి.. అందాల భామలకు ఒక్కో ప్లేటుకు లక్ష రూపాయల ఖర్చుతో భోజనం పెట్టడానికి డబ్బులు ఉంటాయి కానీ.. ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించడానికి ఉండవా..? పిల్లల చదువుల కోసం రూ.9వేల కోట్లు లేవుగానీ.. లక్షన్నర కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తానని రేవంత్ రెడ్డి పొంకనాలు కొడుతున్నారు. ఫీజులు బకాయి ఉండటంతో కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వక.. ఐఐటీ ఖరగ్ పూర్, ఎన్ఐటీ లాంటి ప్రఖ్యాత విద్యా సంస్థల్లో సీట్లు వచ్చినా విద్యార్థులు చేరలేని పరిస్థితి ఏర్పడింది. సర్కారు తీరుతో వారు సీట్లు కోల్పోయారు. జేఎన్టీయూ క్యాంపస్ లో రూ.20 వేలు పెండింగ్ ఉందని ఒక విద్యార్థిని సర్టిఫికేట్లు ఇవ్వకపోవడం దారుణం. ఇలా చాలా జేఎన్టీయూ కాలేజీల్లో కూడా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక అమ్మాయి అయితే ఫార్మసీ పూర్తి చేశాక.. మూడు ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. కానీ సర్టిఫికేట్లు చేతిలో లేకపోవడం వల్ల చేరలేకపోయింది. ఇలా లక్షలాది మంది విద్యార్థులు కన్నీరు పెడుతున్నారు. సర్కారు వైఖరితో వారి జీవితాలు నాశనం అవుతున్నాయి. బీటెక్, ఫార్మసీ, పీజీ పూర్తి చేసి తల్లిదండ్రులకు ఆసరాగా ఉందామని పిల్లలు అనుకుంటున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడం వల్ల వారు ఖాళీగా ఉండాల్సి వస్తోంది. ఓ వైపు ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వదు.. మరోవైపు ప్రయివేటులో ఉద్యోగాలు తెచ్చుకుని జాయిన్ అవుదామంటే ఇలా సర్టిఫికేట్లు చేతికి రాకుండా అడ్డుకుంటోంది. యువత ఆశలను రేవంత్ రెడ్డి సర్కారు నిర్వీర్యం చేస్తోంది. తెలంగాణ యువతను రోడ్డున పడేస్తోంది. సాధారంగా పేద కుంటుంబాల వాళ్లే ఫీరియింబర్స్ మెంట్ ను వాడుకుంటారు. ఇటీవల ఉ స్మానియా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో.. తన దగ్గర ఏం లేవు.. కేవలం విద్య మాత్రమే ఉంది. మంచి విద్య అందించి పేద బిడ్డలను ప్రయోజకులను చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ వాస్తవమేమో ఇలా ఉంది. ఫీజులు కట్టకుండా సర్టిఫికేట్లు రాకుండా అడ్డుకుంటున్నారు. రేవంత్ రెడ్డి దీని ప్రతి ఫలం కూడా అనుభవించక తప్పదు. యువతతో పెట్టుకున్న నేపాల్ లో ఏం జరిగిందో చూస్తున్నాం. తెలంగాణలో కూడా అలాంటి పరిస్థితులు ఖచ్చితంగా వస్తాయి. ఓ వైపు గ్రూప్ 1 అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్నాడు. మరోవైపు కాలేజీల్లో చదువుకుంటున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నాడు. వారు రోడ్డుపైకి వచ్చిన రోజు నేపాల్ లో ప్రధాని, మంత్రులు పారిపోయినట్టే.. మన ముఖ్యమంత్రి, మంత్రులు పారిపోవాల్సి వస్తది.

# పిఆర్ టియూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా పుల్గం దామోదర్‌రెడ్డి, సుంకరి భిక్షంగౌడ్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పిఆర్ టి యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గా పుల్గం దామోదర్ రెడ్డి, సుంకరి భిక్షం గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. శుక్రవారం హైదరాబాద్ నారాయణగూడలో సంఘ భవ నంలో జరిగిన 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల అత్యవసర సమావేశంలో ఈ మేరకు రాష్ట్ర అ ధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నా రు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పిం గిలి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా ఇటీవల రాష్ట్ర అధ్యక్ష ప దవి ఖాళీ అయిన నేపద్యంలో 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు ల సమావేశం నిర్వహించారు. ఇందులో రాష్ట్ర శాఖ ప్రస్తుత ప్రధా న కా ర్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి ని అధ్యక్షునిగా, సుంకరి భిక్షం గౌడ్ ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదిలా ఉండగా ఎ న్నికల అధికారులుగా మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకటరెడ్డి, గుండు లక్ష్మణ్ గార్లు వ్యవహరించగా ఏక గ్రీ వంగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ సంఘ నిర్మాణం మరియు ఉ పాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వా నికి ఇచ్చే ప్రాతినిధ్యంలో రాష్ట్ర అ ధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు








కీలకం గా వ్యవహరిస్తారని, పి ఆర్ టి యు సంఘం మాత్రమే ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం చేసి సమ స్యలను ప్రభుత్వంచేత పరిష్కరింప చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆడిట్ కమిటీ చై ర్మన్ గా సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని నియమించడం జరిగింది. ఈ సమా వేశంలో మాజీ ఎమ్మెల్సీ బి. మోహ న్ రెడ్డి, కరీంనగర్ ఉపాధ్యాయ ఎ మ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి వంగ మ హేందర్ రెడ్డి, పత్రిక ప్రధాన సంపాద కులు జగన్మోహన్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# సిలువేరు సత్తయ్య మరణం గ్రామానికి తీరనిలోటు



**ప్రజా దీవెన నాంపల్లి :** మండల కేంద్రంలో ని నేరేళ్లపల్లి గ్రామానికి చెందిన సిలువేరు సత్తయ్య అకాల మరణం గ్రామానికి తీరని లోటుగా భావించాలని నాంపల్లి మండలం మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ అన్నారు ఆయన శుక్రవారం రోజు న సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సత్తయ్య శాలివాహన కుమ్మర సంగం నాయకులు గా. సేవలందించాడని గ్రామంలో అందరితో సంతోషంగా ఉండేవారని అన్నారు గ్రామ అభివృద్ధిలో పాల్గొనే వాడని ఆయన సేవలు గుర్తుచేశారు అనంతరం కుటుంబానికి ప్రజాసేవలో 10,000/– రూపాయలు ఆర్థిక సహాయం అందించారు కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చనబోయిన రమేష్, షేక్ హస్సేన్,మాద రమేష్, మేకల రాజు,గునేబోయిన యాదయ్య,మల్లయ్య , బచ్చనబోయిన కొండల్ ,వంగూరి సైదులు,ఎడ్ల వెంకన్న ,శ్రీరాములు,లింగస్వామి ,మేకల రాజు ,కర్నాటి అంజి, పల్లె క్షత్రయ్య,చందుపాషా,సైదుసేన్ ,బారి యాదయ్య ,ఎడ్ల చంద్రయ్య, పోలగోని నాగరాజు,ఎడ్ల అంజి,శ్రీశైలం,ఆక నర్సింహ,ఆక లింగయ్య నరసమ్మ, ఆక ప్రభు, ఆక యాదయ్య,ఎడ్ల పెద్దులు,మదగోని మారయ్య,పల్లె అంజనేలు,శ్రీరాములు శాలివాహన కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు సిలువేరు జగన్నాథం నరసింహ గట్టయ్య ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ సిలువేరు యాదయ్య నాంపల్లి మండల శాలీవాహన కుమ్మర సంగం ప్రధాన కార్యదర్శి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు కేసు నమోదు: డి.ఎస్.పి



**ప్రజా దీవెన, కోదాడ :** కోదాడ పోలీస్ సబ్ డివిజన్ లోని కోదాడ మరియు హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలో ఎవరైనా ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చట్ట పరిధిలో శిక్షించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని కోదాడ డి.ఎస్.పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి అన్నారు శుక్రవారం పట్టణంలోని స్థానిక డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. జిల్లా యస్ పి శ్రీ కె.నర్సింహా IPS గారు ఈ విషయాల్లో ఇప్పటికే ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసి ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ బోర్డర్ నుండి అక్రమంగా ఇసుక లారీలలో గాని ట్రాక్టర్లలో గాని తరలిస్తే ఆయా వాహనాలను సీజ్ చేసి అటు మైనింగ్ మరియు ఇటు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల ద్వారా తనిఖీ చేపించి, ఆ తర్వాత కోర్టుకు పంపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ మధ్యకాలంలో కొంతమంది నకిలీ వే బిల్లులు సృష్టించి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని. ఇప్పటికే కొంతమంది పై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగింది మరియు వారి వాహనాలను కూడా సీట్ చేయడం జరిగిందని గుర్తు చేశారు రెండు నియోజకవర్గాల పరిధిలో ఎక్కడైనా పేకాట లేదా ఇతర జూద క్రీడలు ఎవరైనా నిర్వహించిన లేదా ఆడినా వారిపై కూడా కఠిన చర్యలు తీసుకొని కోర్టు కేసులతో పాటు మళ్ళీ అటువంటి నేరాలు చేయకుండా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు బైండోవర్ కేసులు కూడా పెట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎవరైనా పశువులను కబేలాలకు తరలించేందుకు అక్రమంగా రవాణా చేసే వారిపై లేదా వారికి సహకరించే వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రైతుల వ్యవసాయం పేరుతో కొంతమంది ఇటువంటి దందా చేసే వారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. ఇక పై కూడా ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందిదని,.గంజాయి, పేకాట, పశువుల అక్రమ రవాణా మరియు ఇసుక అక్రమ రవాణా విషయాల్లో ఎంతటి వారు ఉ న్నా వదిలిపెట్టే ప్రసక్తి లేదు. ఇట్టి విషయాల్లో ఎవరైనా పోలీస్ లేదా ఇతర శాఖల సిబ్బంది గానీ ఉన్నట్లయితే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు గట్టి నిఘా ఏర్పాటు చేసి వీటిని పూర్తిస్థాయిలో అడ్డుకొని అక్రమార్కులపై ఉక్కు పాదం ఇవ్వడం జరుగుతుందని. ఎవరైనా గంజాయి, పేకాట, పశువుల అక్రమ రవాణా లేదా ఇసుక అక్రమ రవాణా వంటి అక్రమ వ్యవహారాలు చేస్తున్నట్లయితే మా దృష్టికి తీసుకు రావాల్సిందిగా కోరుచున్నాము. దీని కొరకు నా ఆఫీసులో ప్రత్యేకమైన నంబర్ ( 8790207855 ) కూడా ఏర్పాటు చేశామని. ప్రజలు ఎవరైనా ఈ నెంబర్ 8790207855 కు లేదా సూర్యాపేట జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686057 ఎస్ఎంఎస్ వాట్సప్ ద్వారా లేదా డయల్ 100 కాల్ చేయడం ద్వారా కానీ సమాచారాన్నిఇవ్వవలసిందిగా ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# యోగ మానవాళికి గొప్ప వరం, మెడిటేషన్‌తో మానసిక ప్రశాంతత



**ప్రజా దీవెన,చిట్యాల:** యోగ, మెడి టేషన్ చేయడం వల్ల ప్రతి విద్యార్థి నీ విద్యార్థులు ప్రతి ఒక్కరికి మాన సిక ప్రశాంతత లభిస్తుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ జిల్లా కోఆర్డినేట ర్ పల్లపు బుద్ధుడు ఉరుమడ్ల ప్రభు త్వ బీసీ హాస్టల్ లో యోగా కార్యక్ర మంలో పాల్గొని యోగ మెడిటేషన్ చేయించారు. శుక్రవారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో వి ద్యార్థుల చే ఆసనాలు వేయించి మెడిటేషన్ చేయించారు. ప్రతిని త్యం విద్యార్థులు యోగా మెడిటే షన్ చేయడం సంతోషకరమని, మ నసును తన ఆధీనంలోకి తీసుకు రావడమే మెడిటేషన్ అన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కా ర్యక్రమంలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్స్ చే వామప్, పద్మ సాద నాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, యోగాసనాలు వేయించడం జరిగింది. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ద్వారా ధ్యానం మరియు ఉచ్ఛ్వాస నిశ్వా సలను చక్కగా పొందుతారు. శారీరక మరియు మానసిక బలహీనత నుండి విముక్తి చెందు తారన్నారు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొనే శక్తి యోగ, మెడిటేషన్ లకు ఉన్నదని, విద్యా ర్థులు చదువులలో రాణించాలంటే ప్రతినిత్యం యోగా మెడిటేషన్ చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ప్రభుత్వ బీసీ హాస్టల్ వార్డెన్ కంభంపాటి ప్రసాద్,ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్స్ బోయ స్వామి పల్లపు శివ , మేడ బోయిన శ్రీను, నరేష్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

